జీవించాలని ఆయన ఆకాంక్షించారు.

# బీఎల్ డిసి సాంకేతికతో ప్రపంచంలోని మొదటి ఎయిర్ కూలర్ ని విడుదల చేసిన సింఫనీ



**విజయవాడ,ఏప్రిల్ 21 (ఆంధ్రపత్రిక):** సానుకూల పర్యావరణ ప్రభావం ప్రాముఖ్యతను, మన భూగో ళాన్ని రక్షించడానికి సుస్థిర పద్ధతులు, సా ంకేతికత ల్లో పెట్టుబడి పెట్టా ల్సిన ప్రాధాన్యాన్ని ప్రపంచ భూ దినోత్సవం గుర్తిం చింది. ఎవాపరేటివ్ ఎయిర్ కూలర్లలో గ్లోబల్ లీడర్ అయిన సింఫ నీ లిమిటెడ్ తాజాగా బీఎల్డీసీ టెక్నాలజీ ద్వారా నడిచే అత్యంత శక్తివ ంతమైన ఎయిర్ కూలర్ల శ్రేణిని ప్రపంచం లోనే మొదటి సారిగా ప్రారం భించింది. ఇతర కూలర్లతో పోలిస్తే ఇవి 60% తక్కువ విద్యుత్తును వినియోగిస్తాయి, ఫలితంగా సంవత్సరానికి రూ. 2000 వరకు కరెం టు బిల్లు ఆదా అవుతుంది. 80 లీటర్లు, 55 లీటర్లు, 30 లీటర్ల వాటర్ ట్యాంక్ సామర్థ్యంతో బీఎల్డీసీ శ్రేణిలో 3 మోడళ్లను కంపెనీ విడుదల చేసింది. 7 స్పీడ్ ఆప్షన్లు, 8 గంట వరకు నైట్ స్లీప్ మోడ్, టచ్ స్క్రీన్ కంట్రోల్ ప్యానెల్, వాటర్ ట్యాంక్ ఖాళీ అయితే అలారం లాంటి అదనపు ఫీచర్లు కూడా ఇందులో ఉన్నాయి. సింఫనీ కూలర్లు ఏడాదికి 18 చెట్లను నాటడ ంతో సమానమైన కార్బన్ ఫుట్ ంటును లి ఒక కూలర్కు తగ్గించేలా రూ పొందాయి. ఏసీలతో పోలిస్తే ఇవి కేవలం 10% విద్యుత్తునే వాడుకు ంటాయి. ఈ సందర్భంగా సింఫనీ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అచల్ బకేరీ మాట్లాడుతూ, “సింఫనీలో, ఇది ‘థింకింగ్ ఆఫ్ టుమారో అనే మా బ్రాండ్ ట్యాగ్ లైన్ ద్వారా ప్రతిబింబిస్తుంది. ఈ కొత్త ఎయిర్-కూలింగ్ శ్రేణితో, సింఫనీ విని యోగదారులకు సుస్థిర ఎయిర్ కూలింగ్ గ్లోబల్ లీడర్ గా తన స్థానాన్ని మెరుగుపరుచుకుంటోంది. ఎయిర్ కూలిం గ్ భవిష్యత్తును విప్లవాత్మ కంగా మారుస్తుందని మేము ఖచ్చితంగా నమ్ముతున్నాము” అన్నారు.